క్లుప్తంగా

పైపులైన్ లీకేజీకి మరమ్మతులు



దుగ్గొండి : మండలంలోని నాచినపల్లిలోని పద్మశాలీ వీధిలో తాగునీటి పైపులైన్ లీకేజీకి మరమ్మతులు మంగళవారం చేపట్టారు. 'ఓవైపు వృథా.. మరోవైపు కటకట' శీర్షికతో 'సాక్షి'లో మంగళవారం ప్రచురితమైన కథనానికి ఎంపీఓ శ్రీధర్‌గౌడ్ స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి ముక్కెర ఆనంద్ జేసీబీ సాయంతో లీకేజీ వద్ద గుంత తీయించి సిబ్బందితో మరమ్మతు చేయించారు. మరో సగం గ్రామానికి సైతం పూర్తి స్థాయిలో నీరందించేలా అద్దె బావులు తీసుకోవడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. మరో రెండ్రోజుల్లో గ్రామంలోని ప్రతి ఇంటికి సమృద్ధిగా తాగునీరు అందిస్తామని ఎంపీఓ స్పష్టం చేశారు.

సాక్షి ఎఫెక్ట్..

నాగేంద్ర స్వామికి కోటి పుష్పార్చన



గీసుకొండ : మండలంలోని ఊకల్ గ్రామంలోని నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అర్చకులు, భక్తులు మంగళవారం కోటి పుష్కార్చన చేశారు. స్వామి వారి గర్భాలయంలో కోటి మల్లెపూలతో అలంకరించి అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు, శ్రీహర్ష ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నర్సంపేట : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక లేబర్ ఆఫీసర్ వినోద్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. చలివేంద్రం కార్మికుల దాహార్తిని తీర్చనుందని చెప్పారు. కార్మికులు చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

పంచాయతీ కార్యాలయ ఆవరణలో..



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో దుర్గా ఫర్టిలైజర్స్ యజమాని వరంగంటి ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి శ్రావణకుమారి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. వేసవిలో ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలు, బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు దోహదం చేస్తాయని తెలిపారు.

పాస్టర్స్ కమిటీ ఎన్నిక



నర్సంపేట : పట్టణంలోని కర్మేల్ చర్చిలో పాస్టర్స్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొలుత పాస్టర్ లాజర్ అధ్యక్షతన షాలోమ్ పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా రేజి జార్జ్, అధ్యక్షుడుగా ఆదాబ్ బెన్ని, గౌరవ అధ్యక్షులుగా బి.లాజర్, బోడ రవికుమార్, ఉపాధ్యక్షులుగా ఎం.లాజర్, ఆర్.మత్తయి, ప్రధాన కార్యదర్శిగా బి.సైమన్ పీటర్, సహాయ కార్యదర్శిగా సీహెచ్.శ్రీధర్, కోశాధికారిగా క్రాంతిపాల్, ఉపకోశాధికారిగా కె.డానియెల్ పాల్, గౌరవ సలహాదార్లుగా సీహెచ్.జాకోబ్, పాల్, ఐజాక్, ప్రేయర్ టీం ఎస్.సాగర్, ఎం.పాల్, బి.నవీన్‌కుమార్, కమిటీ సభ్యులుగా ఎం.కుమార్‌పాల్, జి.ఐజాక్ పాల్, బి.యాదగిరి, జి.శ్రీనివాస్, జి.జాన్‌పాల్, అధికార ప్రతినిధులుగా ఎంఎస్.ప్రభాకర్, కె.వెంకన్న, ఎం.అశోక్, జి.ఐజాక్ ఎన్నికయ్యారు.

బైండోవర్ ఉల్లంఘించిన మహిళకు జైలుశిక్ష

దుగ్గొండి : బైండోవర్ ఉల్లంఘించిన నాటుసారా విక్రేతకు జైలుశిక్ష పడింది. వివరాలిలా.. మండల కేంద్రానికి చెందిన పులిసేరు సమ్మక్క గతంలో నాటుసారా విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడింది. ఆమె మళ్లీ నాటుసారా విక్రయిస్తూ పోలీసులకు మంగళవారం పట్టుబడడంతో ఎక్సైజ్ సీఐ నరేశ్ ఆమెను తహసీల్దార్ ఎదుట హాజరుపర్చారు. బైండోవర్ ఉల్లంఘించి ప్రభుత్వ నిషేధిత సారా విక్రయించినందుకు గాను ఆమెకు తహసీల్దార్ రవిచంద్రారెడ్డి నెలరోజుల జైలుశిక్ష విధించారు. ఆమెను నర్సంపేట జైలుకు తరలించారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఇంటర్ విద్యార్థి రాకేశ్‌రెడ్డి ఎంపీసీలో 978 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచాడు. చెన్నారావుపేట కేజీబీవీ విద్యార్థినులు ఎంపీహెచ్‌డబ్ల్యూ మొదటి సంవత్సరంలో పి.ఐశ్వర్య 495, బి.మహేశ్వరి 478 మార్కులు సాధించారు. అలాగే ఎంపీహెచ్‌డబ్ల్యూ రెండో సంవత్సరంలో టి.వైష్ణవి 979, సీఈసీ రెండో సంవత్సరంలో ఎస్.జలజ 864, సీఈసీ ప్రథమ సంవత్సరంలో ఏ.నిఖిత 374 మార్కులు సాధించారు. అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో పెండ్యాల అక్షయ బైపీసీ సెకండియర్‌లో 970, మంచిక లక్ష్మిప్రసన 861 సాధించగా ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో వేమునూరి కీర్తన 967, బొల్లోజు రిషిత 927, సీఈసీ ద్వితీయ సంవత్సరంలో కొంకాల సౌమ్య 837, బాదావత్ మమత 699, ఎంపీసీ మొదటి సంవత్సరంలో గంధం హాసిని 452, బైపీసీ మొదటి సంవత్సరంలో యుద్ధమారి అంజని 412, పూజిత 399 మార్కులు సాధించారు.

నల్లబెల్లి : స్థానిక కేజీబీవీలో ఎంపీహెచ్‌డబ్ల్యూ ద్వితీయ సంవత్సరంలో హారిక 942, దివ్య 933, ప్రథమ సంవత్సరంలో హారిక 485, రుద్రిక 458 సాధించగా సీఈసీ ద్వితీయ సంవత్సరంలో నందిని 878, వర్షిత 848, ప్రథమ సంవత్సరంలో రాధిక 388, అంకిత 371 మార్కులు సాధించారు.

పర్వతగిరి : స్థానిక మోడల్ స్కూల్/కాలేజీ నుంచి ఎంపీసీలో బైరి వెంకటరామకృష్ణ 985, సముద్రాల శివాజీ 973, ధీకొండ అద్విక 906, సీఈసీలో ధరావత్ దివ్య 893, బైపీసీలో బాల్నె శ్రీజ 912, ఎద్దు రమ్యశ్రీ 906 మార్కులు సాధించారు. సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థి గోసంగి పూజ ఇంటర్ సెకండియర్‌లో 949 మార్కులు సాధించింది. కల్లెడ ఆర్‌డీఎఫ్ వనిత అచ్యుత పాయ్ విద్యాలయ ఒకేషనల్, జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరంలో బత్తుల నాగేశ్వరి 466, మాటూరి అక్షర 463, గుగులోత్ దివ్యశ్రీ 455, బైపీసీలో ఓసా వెన్నెల 432, భూక్య సంధ్య 424, భూక్య ఐషుప్రియా 422 మార్కులు సాధించారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్)లో భూమా విజయ 457, ఈరసారపు నవ్య 441, ఎంఎల్‌టీలో కొంపెల్లి సౌమ్యశ్రీ 452, మాలోతు రోజా 426 మార్కులు సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో చిమ్మ కార్తీక్ 982, బూరుగు కావేరి 977, తేజావత్ జ్యోత్స్న 971, బీపీసీలో గుడ్ల సాత్విక 978, ధరావత్ ధనవంతి 955, కునుసోతు రమ్య 944 మార్కులు సాధించారు.

సంగెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని పొన్నాల నిషారాణి బైపీసీలో 976 సాధించింది. మోడల్ స్కూల్ విద్యార్థి కొమ్మగల్ల మృదుల బైపీసీలో 945, ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో ఎలుకుర్తి సాయిప్రియ 439, దేవులపల్లి రోహిణి 427, బైరబోయిన అంజలి 426, బైపీసీలో దేవరకొండ సౌమ్య 419 మార్కులు సాధించారు. కేజీబీవీ సీఈసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.

గీసుకొండ : మండలంలోని వంచనగిరి కేజీబీవీలో ఎంపీహెచ్‌డబ్ల్యూ మొదటి సంవత్సరంలో బి.మానస 486, సెకండ్ ఇయర్‌లో నవ్య 955, సీఈసీ ఫస్ట్ ఇయర్‌లో ఉమామహేశ్వరి 386, సెకండ్ ఇయర్‌లో నాగమణి 912 మార్కులు సాధించారు. మోడల్ స్కూల్ ఎంపీసీ ఫస్ట్ ఇయర్‌లో తేజస్విని 441, సీఈసీ ఫస్ట్ ఇయర్‌లో అభినయ 456, ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో ఆర్.అమూల్య 896, బైపీసీ సెకండ్ ఇయర్‌లో వైష్ణవి 973, సీఈసీ సెకండ్ ఇయర్‌లో సిరిచందన 830 మార్కులు సాధించారు.



లయశ్రీ (991)



గాదె అస్మిత (981)



టి.వైష్ణవి (979)



రాకేశ్‌రెడ్డి (978)



నిషారాణి (976)



జి.మౌనిక (974)



బానోతు దివ్య (971)



కె.మృదుల(945)



సీహెచ్.హారిక(942)



హర్షిత (492)



బి.మానస (486)



జె.హారిక(485)



పి.నివిశేష్ (463)



సాయిప్రియ (439)



డి.రోహిణి (427)



బి.అంజలి (426)

ఖానాపురం : బుధరావుపేట మోడల్ స్కూల్ నుంచి బైపీసీ ద్వితీయ సంవత్సరంలో బానోతు దివ్య 971, అక్షిత 956, యామిని 930, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో శివదుర్గ 948, గీతిక 941, చందన 933, రచన 926, సీఈసీ ద్వితీయ సంవత్సరంలో శ్రీవల్లి 920, మేఘన 911, ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఉదయ్‌కుమార్ 461, ప్రశాంత్ 441, ఉమేష్ 432, బైపీసీలో భవిత 402, కల్యాణి 387, సీఈసీలో సరస్వతి 378, శ్రావ్య 378 మార్కులు సాధించారు. అశోక్‌నగర్ కేజీబీవీలో ఎంపీసీలో కావ్య 408, బైపీసీలో ప్రియ 406, ఎంపీసీలో నవనీతకు 890, బైపీసీలో ఉమాదేవికి 817 మార్కులు వచ్చాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఉమామహేశ్వర్ 978, గ్రేసీ 973, అబ్దుల్ అహద్ 972, ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో యశ్వంత్ 466, స్పందన 455 మార్కులు సాధించారు.

నెక్కొండ : ఫలితాల్లో టీజీఆర్ఎస్/ కళాశాల ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు ఎంపీసీ విభాగంలో పోశాని హేమశ్రీ 468, 467 చొప్పున ఆర్.శృతి, ఎం.వైష్ణవి, జి.వర్షిత మార్కులు సాధించారు. బైపీసీలో కుమ్మరికుంట్ల అంజలి 437, పి.భవాని 435, కె.లోహిత 991, ఎంపీసీలో తేజ 993 మార్కులు సాధించారు. మోడల్ స్కూల్ విద్యార్థి నివిశేష్ ఎంపీసీలో 463, జి.మౌనిక 974, బీపీసీలో వినేశ్ 949 మార్కులు సాధించారు.

రాయపర్తి : గురుకుల కళాశాల నుంచి ద్వితీయ సంవత్సరం బీపీసీలో అశ్విత 981, ఎంపీసీలో పవిత్ర 954, ఎంఎల్‌టీలో లయశ్రీ 991, ప్రథమ సంవత్సరంలో బీపీసీలో వర్షిత 435, శ్రీనిధి 445, ఎంఎల్‌టీలో హర్షిత 492, ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అంజలి బీపీసీలో 952, అఖిల ఎంపీసీలో 891, సీఈసీలో రాజశేఖర్ 536, ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో శ్రేయాన్, 447, బీపీసీలో 371, సీఈసీలో ఐశ్వర్య 276 మార్కులు సాధించారు.

మున్సిపల్ ఎన్నికల్లో జెండా ఎగరేయాలి

- బీజేపీ పట్టణ సంచార ప్రభారీ రంజిత్



సమావేశంలో మాట్లాడుతున్న రంజిత్

నర్సంపేట : రానున్న మునిసిపల్ ఎన్నికల్లో పట్టణంలో కాషాయ జెండా ఎగరేయాలని బీజేపీ పట్టణ సంచార ప్రభారి దుంకదువ్వ రంజిత్ కోరారు. పట్టణంలో పట్టణ కమిటీ అధ్యక్షుడు గూడూరు సందీప్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో రంజిత్ మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని చెప్పారు. సామాన్య కార్యకర్తలకు సైతం ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం పార్టీ కల్పిస్తుందని తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పాదిల్ల రాంచందర్, మాజీ కౌన్సిలర్ గోల్య నాయక్, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, శీలం సత్యనారాయణగౌడ్, దుగ్యాల సమ్మయ్య, జిల్లా మహిళా నాయకురాలు సూత్రపు సరిత, పట్టణ మహిళా మోర్చా నాయకురాలు మార్త సంధ్యారాణి, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, ఉపాధ్యక్షుడు కొంకీస విగ్నేష్‌గౌడ్, పట్టణ బీజేపీ నాయకులు కందికొండ శ్రీనివాస్, పానుగోటి రవీంద్రచారి, ఠాకూర్ విజయ్‌సింగ్, కందగట్ల నాగరాజు, తౌటం నిశాంత్, ఠాకూర్ శివాంజన్‌సింగ్, వల్లజీ నరేందర్, నరేశ్, కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, చిలుక కుమార్, కందికొండ ప్రభాకర్, సామల ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ధరిత్రి పరిరక్షణ సామాజిక బాధ్యత

- జెడ్పీ ఎస్ఎస్ హెచ్ఎం మంగ్యానాయక్

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని రాజుపేట జెడ్పీ సెకండరీ స్కూల్‌లో మంగళవారం ధరిత్రి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు మంగ్యానాయక్ అధ్యక్షత వహించగా ప్రముఖ పర్యావరణ వేత్త రాజశేకర్ మాట్లాడారు. మానవ మనుగడకు ధరిత్రి జీవనాధారమని చెప్పారు. తొలుత మొక్కలకు నీళ్లు పోశారు. సమాజంలోని భూపరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమ్మెట సురేశ్, భిక్షపతి, నళిని, వీరన్న, సురేందర్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విజ్‌డమ్ స్కూల్‌లో..

నర్సంపేట : పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్సీఈఆర్టీ సౌత్ ఇండియా కోఆర్డినేటర్, మెంబర్ డాక్టర్ సీఏ.ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మానవ మనుగడకు నేలతల్లే ఆధారమని స్పష్టం చేశారు. నేల తల్లి పరిరక్షణ దిశగా సమాజంలోని ప్రతిఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. వినియోగదారుల మండలి జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధించడంతోపాటు ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టాలని సూచించారు. అనంతరం భూపరి రక్షణ కోసం విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్/ ప్రిన్సిపల్ జావేద్, స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్, అకడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్, ఉపాధ్యాయులు రఘుపతిరెడ్డి, హారిక, సుకన్య, అరుణ, రమ్య, ఆంజనేయులు, సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో యూనిఫామ్ అందించాలి



టైలర్లకు దుస్తుల మెటీరియల్ అందిస్తున్న ఎంఈఓ, ఏపీఎం

- ఎంఈఓ రత్నమాల, ఏపీఎం శ్రీనివాస్

నెక్కొండ : యూనిఫామ్స్ సకాలంలో అందించాలని టైలర్లను ఎంఈఓ రత్నమాల, ఏపీఎం శ్రీనివాస్ కోరారు. స్థానిక ఎంఆర్‌సీలో మహిళా సంఘాల సభ్యులైన టైలర్లకు విద్యార్థులకు యూనిఫామ్ కుట్టేందుకు అవసరమైన మెటీరియల్‌ను వారు మంగళవారం అందజేసి మాట్లాడారు. పాఠశాలలు తెరుచుకునే నాటికి విద్యార్థులకు యునిఫామ్స్ అందించాలని చెప్పారు. కొలతల ప్రకారం, నాణ్యతగా కుట్టి సంబంధిత హెడ్‌మాస్టర్లకు అందించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్లు రంగారావు, జాన్‌నాయక్, భారతి మండల సమాఖ్య అధ్యక్షురాలు మార్త లావణ్య, సీసీ రవీందర్, వీఓఏ యాకాంబ్రం, టైలర్లు యమున, లత, మౌనిక, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత

సంగెం : రాజ్యాంగ పరిరక్షణను సామాజిక బాధ్యతగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి అభివర్ణించారు. మండలంలోని వెంకటాపూర్‌లో మంగళవారం నిర్వహించిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పాదయాత్రలో ఆయన మాట్లాడారు. మహనీయుల త్యాగాలను స్మరించుకునేలా గ్రామస్థాయిలో ప్రచారం చేయాలని శ్రేణులకు సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తున్న తీరును ప్రజలకు వివరించాలని కోరారు. మహాత్మా గాంధీ, అంబేడ్కర్ ఆలోచన విధానాలను అనుసరిస్తూ సమసమాజ నిర్మాణానికి పాటుపడాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేశ్, మహిళా అధ్యక్షులు సంధ్య, నాయకులు నాగరాజు, వెంకటేశ్వర్లు, జగన్నాథచారి, పాషా, రవి, చంద్రశేఖర్, తాళ్లపెల్లి శ్రీనివాస్, ఎర్రోళ్ల సుదర్శన్, న్యాల ఉమేశ్, సారంగం, చంద్రమౌళి, ప్రభాకర్, ఎన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



పర్వతగిరి : మండలంలోని బూరుగుమళ్ల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మడత శ్రీనివాస్‌ను ఉద్యోగ విరమణ సందర్భంగా ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్‌రెడ్డి, పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు మంగళవారం ఘనగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి జగదీశ్వర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా శ్రీపాల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుడిగా శ్రీనివాస్ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి, ఎంఈఓలు లింగారెడ్డి, సత్యనారాయణ, హైస్కూల్ హెచ్‌ఎం పాక రమేశ్‌బాబు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి గఫార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాలు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నెపల్లి శివారులోని బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (బిట్స్)లో ఫాక్స్‌కాన్ ఇండోమిమ్ కంపెనీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రాంగణ నియామకాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరిహరన్ వివరాలు వెల్లడించారు. బీటెక్ చివరి సంవత్సరం పూర్తయిన విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు ఏర్పాటు చేయగా 80 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. రాత పరీక్ష, హెచ్‌ఆర్ రౌండ్ నిర్వహించగా 26 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, వారికి ఏటా రూ.2.2 లక్షల వేతనం అందుతుందని, బీటెక్ పూర్తికాగానే ఉద్యోగంలోకి తీసుకుంటారని వివరించారు. ఎంపికైన విద్యార్థులను బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు శబరి, కళాశాల సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, అదనపు నియంత్రణాధికారి నారాయణ, ముఖ్య ప్రాంగణ నియామక అధికారి సురేశ్, ప్లేస్‌మెంట్ అధిపతి ఫసీ అహ్మద్ ఫర్వేజ్, డీన్ ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న కారోబార్ మృతి

నర్సంపేట రూరల్ : అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామ పంచాయతీ కారోబార్ తడక భిక్షపతి (37) పరిస్థితి విషమించి మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. ఆయన కొంత కాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. గతంలో గుండెకు స్టంట్ వేశారు. కొన్ని రోజుల క్రితం అస్వస్థతకు గురికాగా హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చేర్పించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మృతుడి కుటుంబాన్ని అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు పరామర్శించారు. భిక్షపతి మృతితో స్థానికంగా విషాదం నెలకొంది.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



నర్సంపేట : సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి, పక్కన వెంకటనారాయణ గౌడ్

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మనోహర్‌రెడ్డి

నర్సంపేట : ఈనెల 27న హనుమకొండ జిల్లా పరిధిలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ కోరారు. పట్టణంలోని 16, 22వ వార్డుల్లో మంగళవారం నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో వారు మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండి రమేష్, మండల శ్రీనివాస్, పెండెం వెంకటేశ్వర్లు, వాసం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో..

మండలంలోని జోజిపేట, నారాయణతండా గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో బీఆర్ఎస్ మండల బాధ్యుడు, సీనియర్ నాయకుడు బాల్నె వెంకన్న మాట్లాడారు. అనంతరం సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్క అశోక్, మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ బోడ మురళినాయక్, గ్రామ మాజీ సర్పంచ్ అంద్ర విజయరాణి, బాలజోజి, గ్రామ క్లస్టర్ ఇన్‌చార్జి కుసుమ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ : గరీబ్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో పార్టీ గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ నాయకుడు సుంకరి శివ మాట్లాడారు. సభకు అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా తరలిరావాలని కోరారు. అనంతరం వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం మెరుగు



వర్ధన్నపేట : మాట్లాడుతున్న లలిత



నల్లబెల్లి : ప్రతిజ్ఞ చేయిస్తున్న డాక్టర్ జ్యోతి

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అజ్మీరా లలిత

వర్ధన్నపేట : గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాహారం తీసుకుంటేనే ఆరోగ్యం మెరుగుపడుతుందని స్థానిక ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అజ్మీరా లలిత స్పష్టం చేశారు. పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 5వ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు అందించే రాగి జావ, పల్లీ పట్టీలు, నువ్వుల లడ్డు, చిరుధాన్యాలతో చేసిన లడ్డు, బెల్లంతో తయారు చేసిన పరమాన్నం, మునగాకు, కరివేపాకు కారం పొడి, తదితర పదార్థాల తయారీని వివరించారు. అనంతరం వైద్యాధికారి నేహా ఫాతిమా మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ పావని తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలంలోని రుద్రగూడెం అంగన్‌వాడీ కేంద్రం–2లో నిర్వహించిన కార్యక్రమంలో మేడపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి జ్యోతి మాట్లాడారు. సుఖ ప్రసవం కోసం గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. చిరుతిళ్లతో కలిగే అనర్థాలతోపాటు పండ్లు, మిల్లెట్స్ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రీ స్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. అనంతరం పోషణ అభియాన్ ప్రతిజ్ఞ చేశారు. తొలుత గర్భిణులకు, పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మేడపల్లి ఆయుష్ వైద్యాధికారి విజయలక్ష్మి, క్లస్టర్ సూపర్‌వైజర్ అరుణ, హెల్త్ సూపర్‌వైజర్ కనకలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు కస్తూరి, పద్మావతి, పూలమ్మ, ఏఎన్‌ఎం అనురాధ, ఆశా కార్యకర్తలు లలిత, ప్రేమలత, జయ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధిలో కమిటీ కీలకం

పర్వతగిరి : పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల కమిటీ కీలకమని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్/జేసీ ప్రిన్సిపాల్ పి.అపర్ణ తెలిపారు. మండల కేంద్రంలోని ఆ స్కూల్/కాలేజీలో విద్యార్థుల తల్లిదండ్రులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడారు. పీఎం శ్రీ కార్యాచరణను వివరించారు. పీఎం శ్రీ సెల్ఫీ పాయింట్‌ను పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఇల్లందుల రాణి, వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం తరగతుల్లో మొదటి, రెండో, మూడో స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు మంకాల యాదగిరి, మేకరి మల్లికార్జున్, ముజ్జిగ అనిల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



వర్ధన్నపేట : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యూల తెలిపారు. స్కూల్ ఉపాధ్యాయులు మంగళవారం నిర్వహించిన బడిబాట సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడారు. డిజిటల్ తరగతులు బోధిస్తున్నట్టు తెలిపారు. ఉచితంగా నాణ్యమైన విద్యాబోధనతోపాటు అనేక సదుపాయాలు లభిస్తున్నట్టు చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలోనే చేర్చాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజకుమారి, అనిత, రహీమ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.